GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 19 -04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# అధ్యక్షుడి నియామకంతో విబేధాలు..!

- హత్నూర బీఆర్ఎస్‌లో భయటపడ్డ అసంతృప్తి
- మండల పార్టీ అధ్యక్షుడి ఎన్నికతో రగడ
- రామచంద్రారెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం
- ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనని ఎమ్మెల్యే సునీతా రెడ్డి
- ఉద్యమకారులకు దక్కని పదవులు
- ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరిపై మండిపడుతున్న కార్యకర్తలు



నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండల బీఆర్ఎస్ పార్టీలో విబేధాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఉద్యమంలో పాల్గొని పార్టీ ఆవిర్భావం నుండి పోరాడిన అసలైన నాయకులను, కార్యకర్తలను పార్టీకి దూరం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని ఎమ్మెల్యే సునీతారెడ్డి ఉద్యమకారులను అణచివేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ పదవులను సైతం ఉద్యమకారులకు కాకుండా తన అనునాయులకే అప్పగిస్తూ ఒంటెద్దు పోకడలకు నాంది పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

2లో

# చిగురిస్తున్న ఆశలు

- భూ భారతి కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మద్దూరులోని తహసీల్దార్ కార్యాలయం
- భూ భారతిలో సాదాబైనామాల పరిష్కారానికి హామీ
- ఉమ్మడి పాలమూరులో 29,375 పెండింగ్ దరఖాస్తులు
- దరఖాస్తు చేసుకొని ఐదేళ్లుగా రైతుల ఎదురుచూపులు
- పరిష్కారం బాధ్యత ఆర్డీవోలకు అప్పగింత
- చట్టం పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చిన తర్వాత కార్యాచరణ



# రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ

- సాగులో రైతులు అధునాతన పద్ధతులు ? పాటించేలా ఆత్మ కమిటీలు ప్రోత్సహించాలి
- నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న.
- అంచలంచలుగా అన్ని సమస్యలు పరిష్కారం
- వట్పల్లిలో 15 కోట్లతో ఏరియా ఆసుపత్రి
- అల్లాపూర్, సింగీతంలలో రూ.ఐదు కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
- ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

2లో

## అధ్యక్షుడి నియామకంతో విబేధాలు..!

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 18:** హత్నూర మండల బీఆర్ఎస్ అధ్యక్ష పదవిపై రగడ కొనసాగుతుంది. మండల పార్టీ అధ్యక్ష పదవిని రామచంద్రారెడ్డికి ఇవ్వడంపై పార్టీ మండల శ్రేణుల్లో తీవ్ర అభ్యంతరం నెలకొంది. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి తెలంగాణ ఉద్యమం గురించి అవగాహన లేదని, అందుకే ఉద్యమంలో పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి ఎన్నడూ ఉద్యమంలో పాల్గొనని వారికి అందలమెక్కిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంతో మండల పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరిపై మండిపాటు:**

నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలను ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణగా ఉద్యమంలో పాల్గొన్న ఎంతోమంది నాయకులు ఉన్నప్పటికీ వారికి కాకుండా ఏకపక్షంగా రామచంద్రారెడ్డికి హత్నూర మండల పార్టీ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే ఏకపక్ష ధోరణికి ఇది నిదర్శనమని చెబుతున్నారు. మొత్తానికి హత్నూర మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేపై అలకపాన్పు ఎక్కినట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో ఉద్యమకారులను అణచివేసేందుకు అప్పట్లో కాంగ్రెస్‌లో ఉన్న ఎమ్మెల్యే కుట్రలు పన్నారని గుర్తు చేసుకుంటున్నారు. మొత్తానికి హత్నూర మండలంలో ఎమ్మెల్యే తీసుకున్న ఏకపక్ష ధోరణివల్ల పార్టీకి నిజమైన కార్యకర్తలు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

## చివరి రక్తపు బొట్టు వరకు బీసీల కోసమే

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాగర్‌కర్నూల్‌లో బీసీ జన చైతన్య సభ

**నాగర్‌కర్నూల్ :** పదవులపై ఎప్పుడూ ఆశ పె ట్టుకోలేదని, తన చివరి రక్తపు బొట్టు వరకు బీసీల కోసమేనని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇక ముందు ఎట్టి పరిస్థితిల్లోనూ అగ్రకుల పార్టీలకు సేవ చేసేది లేదని స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాలులో, బీసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బీసీ జన చైతన్య సభ నిర్వహించారు. పూలే ట్రస్టు వ్యవస్థాపకుడు పచ్చిపాల సుబ్బయ్య అధ్య క్షతన నిర్వహించిన ఈ సభకు ముఖ్య అతిథి గా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, అతిథులుగా బీసీ జన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్, విశ్రా ంత డీఈవో ప్రొఫెసర్ శివార్చక విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం మొత్తం ప ంచాయతీ మొదలైందని, అగ్రకుల నాయకుల గోత్రం, పుట్టు పూర్వోత్తరాలతో సహా తాను బయటపెట్టానన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేసే వరకు ఉద్యోగాలకు నోటి ఫికేషన్లు వేయొద్దని, కాదని ఉద్యోగాల భర్తీకి పోతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుర్చీ వచ్చే ఎన్నికల దాకా ఉండదని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పరిపాలనా అనుభవం లేద ని, కేవలం మోసం, దగా, వంచనలో అనుభవం ఉందని విమర్శించారు. సీఎంకు ఉన్న లలితకళలను ఉపయోగించి తప్పుడు కులగణనతో బీసీలను తక్కువగా చూపించారని ఆరో పించారు. బీసీలంటే తక్కువ కాదని, బీసీలం టే బిగ్గెస్ట్ క్లాస్ అన్నారు. బీసీ కులాలన్నీ ఒక్క టై మన కుర్చీలను మనం తీసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫె సర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ బీసీ డిక్లరే షన్‌ను ప్రవేశపెట్టారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్ల న్న చేతుల మీదుగా బీసీ రచ్చబండ పోస్టర్ ను ఆవిష్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుంకర రమాదేవి రాసిన భారత రాజ్యాంగ పుస్తకాలను విద్యార్థినులకు పంపిణీ చేశారు.

## చిగురిస్తున్న ఆశలు



మహబూబ్‌నగర్: భూ భారతి చట్టం ద్వారా సాదాబైనామాల దరఖాస్తులకు మోక్షం లభించే అవకాశం కనిపిస్తోంది. ధరణి అమల్లోకి వచ్చిన తర్వాత సాదాబైనామాల దరఖాస్తులు తీసుకున్నప్పటికీ.. ఆ పోర్టల్‌లో పరిష్కారానికి ఆప్షన్ లేకపోవడంతో దాదాపు అయిదేళ్లుగా రైతులు ఎదురుచూస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చింది. దాని అమలు కోసం పలు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఆ మండలాల్లోని రెవెన్యూ గ్రామాల్లో సభలు నిర్వహించి, రైతుల నుంచి ఫిర్యాదులు, దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. సాధారణంగా భూమి కొనుగోలు పద్ధతి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ ద్వారా ఉంటుంది. కొనుగోలు చేసిన వ్యక్తి సదరు డాక్యుమెంట్‌ను చూపించి.. అమ్మిన వ్యక్తి నుంచి భూ హక్కులను పొందుతారు. అయితే గతంలో రైతులకు రిజిష్టర్డ్ డాక్యుమెంట్లపై అవగాహన లేని సమయంలో సాదాబైనామాలు(తెల్లకాగితం)పై ఒప్పం దం చేసుకుని, భూమిని తమ స్వాధీనంలోకి తీసుకునేవారు. మోఖాపై భూమిని స్వాధీన పరుచుకున్నప్పటికీ.. కాగితాల్లో మాత్రం అమ్మినవారు మాత్రమే యజమానులుగా ఉండేవారు. అవగాహన ఉన్న వారు తహసీల్దార్ కార్యాలయాల్లో భూ హక్కులను కూడా బదలాయించుకునేవారు. కానీ అవగాహన లేమితో.. కొందరు రైతులు భూమిని మాత్రమే స్వాధీనపరుచుకునేవారు. హక్కుల బదలాయింపు జరిగేది కాదు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సాదాబైనామాల ద్వారా కొంతమంది రిజిస్ట్రేషన్లు చేసుకోగా, చాలామంది అలాగే మిగిలిపోయారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్న చాలామంది రైతులు ఇప్పటికీ ఎదురు చూస్తున్నారు.దరాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం ఎనిమిదేళ్ల క్రితం ల్యాండ్ రికార్డ్ అప్డేషన్ ప్రోగ్రాం(ఎల్ఆర్‌యూపీ)ని తెచ్చింది. ఇందులో భాగంగా అన్ని రికార్డులను డిజిటలైజ్ చేయడంతోపాటు ధరణి చట్టం ద్వారా కొత్త పాసు పుస్తకాలు జారీ చేసింది. ఆ సమయంలో చాలా పొరపాట్లు జరిగాయి. భూ విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు రావడం, ఒకరి సర్వే నెంబర్‌లోని భూమి మరొకరికి రావడం వంటివి జరిగాయి.

## రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ



**సంగారెడ్డి , ఏప్రిల్ 18 :** ఆత్మ కమిటీలు రైతు సంక్షేమం కోసం పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శు క్రవారం రాయికోడు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మునిపల్లి, రాయికోడ్, వట్టిపల్లి మండలాలు కు సంబంధించిన రాయికోడ్ ఆత్మ కమిటీ నూతన చైర్మన్ గా మెట్పల్లి మండలానికి చెందిన నాలచెరు కచూర్ రావు, పాలకవర్గ సభ్యులు శుక్రవారం రైకోడ్ మార్కెట్ కమిటీ ఆవరణలో నీ ఆత్మ కమిటీ కార్యాలయం వద్ద లో ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. అందోల్ నియోజకవర్గంలోని వెనుకబడిన ప్రాంతాలైన రాయికోడ్, వట్పల్లి, మునిపల్లి మండలాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత అభివృద్ధి చెందాలంటే రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపడాలని అందుకోసం ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన రోడ్ల ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య సౌకర్యాలు మెరుగు కోసం వట్పల్లిలో రూ 15 కోట్లతో ఏరియా ఆసుపత్రి నిర్మాణం అల్లాపూర్ సింగీతం గ్రామాలలో నూతనంగా ఒక్కొక్కటి ఐదు కోట్ల తో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పడలు చురుగ్గా సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. 4.50 కోట్ల తో చేపట్టిన కప్పాడు, రాయికోడు, 4.4 కిలోమీటర్ల మేర బి టి రోడ్డు మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి అన్నారు. దీంతో పాటు నియోజకవర్గ పరిధిలోని వట్టిపల్లి మరవెల్లి, రాయికోడ్ తదితర ప్రాంతాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సాగునీరు అందించేందుకు కోసం అంచనాలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆత్మ కమిటీ సభ్యులు రైతుల మనసు లో స్థానం పొందేలా రైతులకు అధునాతన పద్ధతులపై తరచూ శిక్షణలు కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రతినెల రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయడం కమిటీ సమావేశాలు నిర్వహించడం అన్ని మండలాలలో రైతులకు అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి కమిటీ సభ్యులకు చైర్మన్కు సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం కావస్తుందని 15 నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువకుల కోసం రాజీవ్ యువ వికాసం యొక్క పథకం చేపట్టిందన్నారు. ఈ పథకం కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువకులు అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. గతంలో రేషన్ దుకాణాలలో వచ్చే బియ్యాన్ని ఎవరు తినేవారు కారని తిరిగి దళారులకు కానీ ఇప్పుడు సన్న బియ్యం కోసం క్యూ లైన్ లో నిలబడి ప్రజలు కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నాలాచెరు కచూర్ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ఆర్డీవో రామిరెడ్డి , ఎ డి ఎ సత్యనారాయణ, ఎంపీడీవో షరీఫ్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం





**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామములో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవం నిర్వహించారు..సీతారామ చంద్రస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు..మునుగోడు కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు స్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం ,నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అతిధులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిమనపల్లి సైదులు,మాజి సర్పంచ్ పంతంగి స్వామి పద్మ, జాజుల స్వామి గౌడ్,గ్రామస్థులు,కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు..

## గాలి వాన బీభత్సం..!

- ప్రధాన రహదారి పై విరిగిపడిన పద్ద చెట్లు..!
- జేసీబీ సహాయంతో చెట్లను తొలగించిన నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్..!

**క్రైమ్ మిర్రర్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భారీ వర్షం,తీవ్రంగా వీచిన గాలులతో వికారాబాద్ జిల్లాలో శుక్రవారం రోడ్లపై చెట్లు పడి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.నవాబ్ పేట్ మండలం మామదాన్ పల్లి,వికారాబాద్ మండలం కొత్తగాడి సమీపంలో చెట్లు విరిగి ప్రధాన రహదారి పై పడ్డాయి.వృక్షాలు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.సమాచారం అందుకున్న నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడినటువంటి భారీ వృక్షాలను వాహనదారుల, గ్రామస్తుల, జేసీబీ సహాయంతో తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన ఎస్సై కే.అరుణ్ కుమార్ ని వాహనదారులు గ్రామస్తులు అభినందించారు.







# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని...

- ఆమనగల్లులో భారీ నిరసన ర్యాలీ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(అమనగల్లు):** వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపి చట్టం చేయడాన్ని నిరసిస్తూ ఆమనగల్లులో శుక్రవారం ముస్లింలు భారీ నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు..పట్టణంలోని జామ మసీదులో నమాజ్ ముగిసిన అనంతరం జామియా మజీద్ అధ్యక్షులు మహమ్మద్ మాసూమ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీ బ్యానర్, ప్లకార్డులు, జాతీయ జండాలతోపాటు నల్ల జండాలు పట్టుకొని మసీదు నుంచి శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. భారత రాజ్యాంగం ముస్లీంలకు కల్పించిన హక్కులను మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సిఐ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయా మజీద్ అధ్యక్షులు గౌస్ మైనుద్దీన్, జానీ భాయ్, సయ్యద్, సయ్యద్ మీర్, మైనార్టీ సోదరులు నయీామ్, జహంగీర్, జబ్బార్, మసూద్ , రజాక్, అల్తాఫ్, ఎజాస్, ఖాదర్, హైమత్, జాంగిర్ అలీ, జావిద్, అఫ్జల్, అహ్మద్, ముజీబుర్రహ్మాన్, జహంగీర్ బాబా, అక్రమ్,, కుదుర్స్ , జాంగిర్, సోహెబ్,అన్వర్, బాబా, అలీమ్, అజీమ్, అజ్జు, కలీం, ఫరీద్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో కల్లు గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి శ్రీరామనవమి రోజు గుడిలోకి మహిళలను రానివ్వకుండా అవమానపరిచి ఉపాధి కల్పించే ఈత చెట్లను తగులబెట్టిన వీడీసి సభ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో మండల కమిటీ ఆధ్వర్యంలో వీడీసి సభ్యులను అరెస్టు చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా తాళ్లరాంపూర్ లో రాజ్యాంగ విరుద్ధంగా ఏర్పాటు చేసిన వీడీసి కమిటీల అరాచకాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని తాళ్ళు ఎక్కుతున్నందుకు డబ్బులు ఇవ్వలేదనే కక్షతో కల్లు గీత వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న గీత కార్మికులను తాళ్లు ఎక్కద్దని,కల్లు తాగద్దని చాటింపు వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.శ్రీరామనవమి పండుగ సందర్భంగా గౌడ మహిళలు గుడికి రానివ్వకుండా బహిష్కరణ చేసిన వీడీసి కమిటీపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.నిజామాబాద్ జిల్లాలో వివిధ వృత్తులు చేస్తున్న వృత్తిదారులను సాంఘిక బహిష్కరణ చేస్తున్న వీడీసి సభ్యులను శాశ్వతంగా లేకుండా నిషేధించాలని కమిటీ పెద్దలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు లోడే శ్రీనివాస్ గౌడు, మండల గౌడ సంఘం అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడు మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి





**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం బండకొత్తపెల్లి గ్రామంలో గంగాపురం రామకృష్ణ అనే రైతు వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లో ధాన్యం పోసే క్రమంలో ట్రాక్టర్ కింద పడి మృతి చెందిన సంఘటన గుండాల మండలంలో చోటుచేసుకుంది స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ కొత్తపెల్లి గ్రామానికి చెందిన గంగాపురం రామకృష్ణ 39 సంవత్సరాలు ఐకెపి సెంటర్ లో తన ట్రాక్టర్ ద్వారా వడ్లు పోసే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీద నుండి కింద పడినాడు అతని తల మీది నుండి ట్రాక్టర్ వెళ్లడంతో సంఘటన స్థానంలో మృతి చెందాడు మృతుని తండ్రి సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్ తరలించినట్లు ఎస్సై డి సైదులు తెలిపారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

# బాలికల అభ్యున్నతికి భరోసా కల్పిస్తున్న కేజీబీవీలు

- కస్తూర్బాలో నేటి నుంచి ప్రారంభమైన ప్రత్యేక కార్యక్రమాలు
- అమ్మాయిల వ్యక్తిత్వ వికాసానికి బాటలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అమ్మాయిల ఉన్నత విద్యకు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు) చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ విద్యాలయాలు బాలికలకు నాణ్యమైన, ఉచిత విద్యను అందిస్తూ, బాలికల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయి. పేదరికం లేదా ఇతర కారణాల వల్ల చదువు మానేసిన బాలికలకు కేజీబీవీలు ఉన్నత విద్యకు సురక్షితమైన రహదారులుగా మారుతున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు గురువారంతో ముగియడంతో శుక్రవారం నుండి ఈ నెల 23వ తేదీ బుధవారం ఈ విద్యా సంవత్సరం చివరి రోజు వరకు వారం రోజుల పాటు బాలికలకు రోజుకో కార్యక్రమం నిర్వహించేలా జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, అన్ని కేజీబీవీలో శుక్రవారం నుండి ప్రారంభించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మొత్తం 4000 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. చదువుతోపాటు సంస్కృతిక, యోగసాధన, వ్యక్తిగత నైపుణ్యాల వంటి కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నారు. ఆరు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించేలా జిల్లా సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు ఉపాధ్యాయినిలకు దిశా నిర్దేశం చేశారు. మొదటి రోజు శుక్రవారం కార్యక్రమాల ప్రణాళికపై సమావేశం నిర్వహించి, విద్యార్థినులను సమాయత్తం పూర్తి చేశారు. రెండో రోజు శనివారం బాలికలకు నచ్చిన, ఇష్టమైన కథలను తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో రాయడం, చదవడం చేయిస్తారు. మూడో రోజు ఆదివారం విద్యార్థినులు స్పోకెన్ ఇంగ్లిష్, పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమం కింద తమను తాము పరిచయం చేసుకోవడంతోపాటు తల్లిదండ్రులను పరిచయం చేయడం చేస్తారు. నాలుగో రోజు సోమవారం అమ్మానాన్నలకు తెలిసేలా విద్యార్థినులు ఆకాంక్షలను చదివి వినిపించడం, తల్లిడండ్రుల ఆకాంక్షలను తెలుసుకుంటారు.





అయిదో రోజు మంగళవారం ఇప్పటి వరకు కేజీబీవీల్లో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారి స్ఫూర్తిగాథలు, ఆత్మగౌరవ కార్యకలాపాలు గురించి ఉపాధ్యాయినులు వినిపిస్తారు. ఆరో రోజు బుధవారం జీవిత నైపుణ్యాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తారు. సురక్షితమైన, బాధ్యతయుతమైన ప్రవర్తన బాల్య వివాహాలపై స్కిట్ల రూపంలో అవగాహన కార్యక్రమంతో పాటు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిస్తారు. అదే రోజు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థినుల చదువుల్లోని ప్రగతిని వివరిస్తారు. ఈ విద్యా సంవత్సరం ముగింపు పలుకుతూ 24వ తేదీ నుండి వేసవి సెలవులను ప్రకటిస్తారు.

**బాలికల సమగ్ర అభ్యున్నతే లక్ష్యం....**

జిల్లాలోని కేజీబీవీల బాలికల సమయం వృథా గాకుండా, రోజూ నిర్వహించే కార్యక్రమాలు వారి అభ్యున్నతికి బాటలు వేసేలా ఉన్నాయి. స్వతహాగా వారు స్ఫూర్తి పొందేలా, మిగిలిన విద్యార్థినుల స్ఫూర్తిగాథలతో వారు ముందుకు నడిచేలా కార్యక్రమాలు ఉంటున్నాయి. ఇవి ప్రవేశాల పెంపుతో పాటు, సమాజంలో బాలికలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా కూడా ఉపయోగపడనున్నాయి.

శోభారాణి, జిల్లా బాలికల విద్యాభివృద్ధి అధికారిణి నాగర్ కర్నూల్

**అమ్మాయిల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా...**

కేజీబీవీలో బాలికలను చదువులపై ఆసక్తిని పెంచడంతోపాటు, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా ఆత్మవిశ్వాసంతో ఉండేందుకు బాలికలకు ఇలాంటి కార్యక్రమాలు ఇంతగానో ఉపయోగపడతాయి. పాఠశాల స్థాయిలోనే ప్రతి అంశాన్ని తెలుసుకోవడం ద్వారా బాలికలు జీవితంలో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం నేర్చుకోవాలనే తపన ఆసక్తి పెంపొందుతుంది.

ఏ. రమేష్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి, నాగర్ కర్నూల్



## భక్తులకు భద్రాచలం తలంబ్రాలను అందిస్తున్న ఆర్టీసీ కండక్టర్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** ప్రజల వద్దకు సేవలను మరింత చేరువ చేసేందుకు ఆర్టీసీ కృషి చేస్తోందని ఆర్టీసీ ఉద్యోగి కండక్టర్ రాజు అన్నారు. భద్రాచలం సీతారా ములు కల్యాణ తలంబ్రాలకోసం ముందుగా బుక్ చేసుకున్న శంకర్ పల్లి మండల ప్రజలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భద్రాచలం సీతారాములు కల్యాణ తలంబ్రాలు కావాలనుకునేవారు ఆర్టీసీ కార్గో సేవల ద్వారా బుక్ చేసుకోవాలని ముందుగా ప్రచారం చేసి నట్లు చెప్పారు. అప్పుడు బుక్ చేసుకున్నవారికి భద్రాచలం నుంచి కార్గో సర్వీస్ ద్వారా ప్యాకిం గ్లో లో వచ్చిన తలంబ్రాలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఆర్టీసీ సేవలను విస్తరించేందుకు ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్టు వివరించారు.

# అద్దంకి వ్యాఖ్యలు అహంకారపూరితం..

- కాంగ్రెస్ కాదు స్కాంగ్రెస్ పార్టీ..
- బిజెపి నాయకులు మర్రిపెల్లి సత్యమ్, రాగిల్ల సత్యనారాయణ .

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** మోడీ, అమిత్ షా లు కేడీలు, దొంగలు, దరిద్రులు ఆరా పోరా అంటూ మోడీని తొక్కి తన్ని జైలులో పెడతాము అంటూ ఒక రాజ్యాంగ బద్ధమైన ఉన్నతమైన ప్రధాని పదవిలో ఉన్నవారిని ఏకవచనంతో సంభోదించడం రాజ్యాంగ బద్ధమైన ఎమ్మెల్సీ పదవిలో ఉన్న అద్దంకి దయాకర్ అహంకారానికి నిదర్శనం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ విమర్శించారు. బ్రిటిషోళ్ళకే భయపడలేదని బీజేపీకి భయపడం అన్న దయాకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం అని బ్రిటిషోళ్లు వేసిన భీజమే కాంగ్రెస్ అని తెలుసుకోకపోవడం కాంగ్రెస్ మొట్టమొదటి అధ్యక్షుడు ఏ.ఓ హ్యూమ్ ఒక బ్రిటిష్ అధికారి అన్న విషయం దయాకర్ కు తెలియక పోవడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. గుజరాత్ లో జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో బీజేపీని ఓడిస్తాం అనగానే సోనియా, రాహుల్ పై ఈడీ దాడులు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని గతంలో సుబ్రహ్మణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ మీద మని ల్యాండరింగ్ కేసు వేశారని అప్పటి నుండి దానిమీద ఈడీ విచారణ జరుపుతోందని విచారణలో భాగంగా సోనియా, రాహుల్ ల ప్రమేయం ఉన్నట్టు ఈడీ విచారణలో తేలడం వల్లే సోనియా, రాహుల్ ల మీద ఛార్జ్ షీట్ ఫైల్ చేసిందని ఈడీ అనేది రాజ్యాంగ బద్ధమైన ఒక సంస్థ అని అలాంటప్పుడు మోడీకి అమిత్ షాకి ఏమి సంభందం అని ప్రశ్నించారు. ఈడీ అనే రాజ్యాంగ బద్ధమైన సంస్థ బిజెపి అధికారంలో వచ్చాకనే రాలేదని రాజ్యాంగం, అంబెడ్కర్ గురించి పదే పదే మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఈడీని అవమానిస్తే రాజ్యాంగాన్ని అంబెడ్కర్ గారిని అవమానించినట్లేనని కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలి అన్నారు. ఒకవేళ ఈకేసులో సోనియా, రాహుల్ ల తప్పు లేకుంటే కోర్టులో తమ సచ్ఛీలతను నిరూపించుకోవాలి కానీ ఈడీ కార్యాలయాల ముందు నిరసనలు తెలపడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. దేశమంతా కులగణన చేపట్టాలని పార్లమెంట్ లో రాహుల్ డిమాండ్ చేయడం వల్లనే బిజెపి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు అసలు సోనియా, రాహుల్ ఏ కులానికి చెందినవారో గాంధీ కుటుంబానికి సోనియా కుటుంబానికి ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు గాంధీ పేరు తగిలించుకొని నకిలీ గాంధీలు తయారు అయ్యారని వారిని దేశప్రజలు ఏమాత్రం విశ్వసించడం లేదని అందుకే వరుసగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తున్నారని దీన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణచుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఎక్కువ కాలం పాలించి స్కాంగ్రెస్ పార్టీగా అవతరించిందని ఏద్దేవా చేశారు. ఈసమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు బైరి రాజేందర్, రాగిల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు..



# విద్యుత్ ఘాతానికి రైతు బలి

**కొందుర్గు: క్రైమ్ మిర్రర్:**-అకాల వర్షాల వలన ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం వాటిల్లుతుంది ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చిన్ని ఎల్కిచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ స్తంభాలు కొన్ని నేలకొరిగాయి. కూలీన సమాచారం తెలుసుకున్న లైన్ మెన్ చిన్నరెడ్డి అక్కడికి చేరుకొని విద్యుత్ తీగల కరెంట్ కలెక్షన్ తొలిగించి పై అధికారులకు సమాచారం ఇచ్చారు అట్టి విద్యుత్ తీగలను లైన్ మెన్ పట్టుకొని చూసి విద్యుత్ సరఫరా అవడం లేదు అని నిర్ధారించారు, సంఘటన జరిగిన గురువారం ఉదయం రోజువారీ కూలీలు అక్కడ పని చేసి వెళ్లారు కానీ ఎలాంటి విద్యుత్ సరఫరా కాలేదు,మృతుడు అశోక్ రెడ్డి కి లైన్ మెన్ సాయంత్రం లో స్తంభాలు నాటడం పూర్తవుతుంది అని సమాచారం ఇచ్చారు, అయినా వినిపించు కొని మృతుడు అశోక్ రెడ్డి అక్కడి వెళ్లి లైన్ పైన పడ్డ చెట్టు కొమ్మల్ని తీసే ప్రయత్నం చేయగా టైటుగా ఉన్న లైన్ స్ప్రింగ్ లా మరొక లైన్ కు తగలటం తో ఈ సంఘటనకు ప్రధాన కారణం అయింది, విద్యుత్ స్తంభాలు విరిగి లైన్లు తెగి పడితే అది అధికారుల ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ అ పని పూర్తి చేయాల్సి ఉంది,ఉమ్మడి మండలం లో ఒకే కాంట్రాటర్ ఉండటం వలన సమయానికి ఆ పని త్వరగా చేయలేక పోయారు, అని తెలుస్తుంది.. లైన్ మెన్ చిన్నా రెడ్డి వివరణ అడగగా ఏ రైతుని కూడా కింద పడ్డ స్తంబాల తీగల వద్దకి వెళ్లొద్దు అని ముందుగానే చెపుతాము. మంగళవారం భారీ వర్షానికి స్తంబాలు విరిగిన వెంటనే జంపర్లు తొలిగించాము. కొందరు పూర్తి సమాచారం తెలుసుకోక నా పై దుష్ప్రచారం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక



**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన ఏరుకొండ ప్రదీప్ కుమార్ ఆర్మీ ఉద్యోగానికి నల్గొండ జిల్లా లో మొదటి ప్రయత్నం లోనే ఈ ఉద్యోగా నికి ఎంపిక అయిన వ్యక్తి గా రికార్డు సృష్టించాడు. అహ్మదాబాద్ లో జరిగే శిక్షణ కార్యక్రమానికి ఈ నెల 23 న వెళ్లాల్సి ఉంది. ఎంపిక పట్ల తల్లిదండ్రులు సత్తయ్య, అన్న పూర్ణ ,కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పరామర్శ

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులుసు కనకయ్య, కొణతం కృష్ణారెడ్డి లు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పులుసు లింగ మల్లయ్య.మండల కోశాధికారి బిక్కి బుచ్చయ్య గౌడ్.సూడి లింగారెడ్డి మండడి సోమిరెడ్డి.అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్. బత్తుల గురవయ్య. గడ్డం యాదగిరి పంతం ఏకయ్య బత్తుల వెంకన్న బత్తుల శ్రీనాథ్ పంతం కృష్ణయ్య. బత్తుల రామ చంద్రు . తొట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# విడిసీ చొరవతో... రాలిన "దడువత్" డబ్బులు

- ఆరేండ్ల సమస్యకు లభించిన "పరిష్కారం"
- పోలీస్ స్టేషన్ కు వెళ్ళినా జరగని "న్యాయం"...?
- గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న దోపిడీలు
- ఇకనైనా అధికారులు స్పందించాలని చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి





**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గ్రామ అభివృద్ధి కమిటీ బుగ్గారం చొరవతో ఓ రాజకీయ నాయకుని వద్ద గత ఆరేండ్ల కాలం నుండి నిలిచి పోయిన పంచాయతీ "దడువత్" డబ్బులు వసూలు అయ్యాయి. గత ఆరేండ్ల సమస్యకు "పరిష్కారం" లభించింది. గతంలో ఈ యొక్క పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళినా "న్యాయం" జరుగలేదని బాధితుని ఆరోపణ. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన పచ్చిమట్ల సత్తన్న గౌడ్ అనే వ్యక్తికి తన కుటుంబ సభ్యులతో పంచాయతీ ఏర్పడ్డది. కాగా గత ఆరు సంవత్సరాల క్రితం కుల సంఘం మండల అధ్యక్షుడు అయిన అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ రాజకీయ నాయకుడు (తాజా మాజీ ప్రజా ప్రతినిధి భర్త) చట్టానికి విరుద్ధంగా, అక్రమ పద్ధతిలో ఈ పంచాయతీని చేతబట్టాడు. ఇరువర్గాల వద్ద రూ.5000 (ఐదు వేల) చొప్పున దడువత్ తీసుకున్నాడు. గత ఆరేండ్ల నుండి పంచాయతీ తెంపేది లేదు. బాధితుడికి న్యాయం చేసేది లేదు. తీసుకున్న దడువత్ డబ్బులు తిరిగి ఇచ్చేది లేదు. గతంలోనే ఈ పంచాయతీ కాస్త స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కూడా వెళ్లింది. అయినా నేటికీ పరిష్కారంకు నోచుకోలేదు. పంచాయతీ తెగక పోవడంతో విసిగి వేసారిన బాధితుడు తన దడువత్ డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని గత ఆరేండ్ల నుండి సదరు నాయకుని వద్దకు తిరుగుతున్నాడు. ఎంత తిరిగినా.... ఎంత బ్రతిమి లాడినా.... కుల సంఘం జిల్లా పెద్దల వరకు వెళ్ళినా.... సదరు నాయకుడు ససేమిరా అంటూ... కుంటి సాకులతో... ఆ దడువత్ డబ్బులు నేటికీ తిరిగి ఇవ్వడం లేదు. చివరకు మరో రాజకీయ నాయకుడు ఇచ్చిన సలహా మేరకు సదరు బాధితుడు బుగ్గారంలోని "గ్రామ అభివృద్ధి కమిటీ" ని సంప్రదించాడు. బాధితుడు చెప్పిన వివరాలన్ని గ్రహించి సాక్ష్యా దారాలను తెలుసుకొని, పలువురు పంచాయతీ పెద్దలతో మాట్లాడి విడిసి బృందం వాటిని పరిశీలించారు. వెంటనే సంబంధిత కుల సంఘం జిల్లా అధ్యక్షులతో సమస్యను, జరిగిన అన్యాయాన్ని, మోసాన్ని వివరించారు. వెంటనే మీ కుల సంఘం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో బాధితునికి అండగా ఉండి న్యాయ పోరాటం చేయాల్సి ఉంటదని విడిసి బృందం ఆ జిల్లా అధ్యక్షునితో తేల్చి చెప్పింది. విడిసి బృందం అందజేసిన న్యాయమైన సూచనలతో సదరు కుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంటనే స్పందించారు. కేవలం గంట వ్యవధి లోనే బాధితునికి సదరు రాజకీయ నాయకుడు సుమారు ఆరేండ్ల క్రితం తీసుకున్న దడువత్ రూ.5,000 బాధితుని వద్దకు వచ్చి తిరిగి చెల్లించాడు. విడిసి కృషి వల్ల పేదవాడినైన నాయొక్క దడువత్ డబ్బులు తిరిగి వచ్చాయని బాధితుడు పచ్చిమట్ల సత్తన్న గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. కాగా ఇలాగే అనేక చోట్ల అక్రమంగా రాజకీయ నాయకులు, పంచాయతీల పెద్ద మనుషులు దడువత్ లు తీసుకుంటూ వేలాదిగానే కాకుండా లక్షల్లో కూడా దోచుకుంటున్నారని విడిసి కోర్ కమిటీ చైర్మన్ అయిన ఎండిసి కన్వీనర్ చుక్క గంగారెడ్డి ఆరోపించారు. అక్రమ దడువత్ లే కాకుండా దావత్ ల పేరుతో లక్షలాది రూపాయలు బాధిత పేద ప్రజల నుండి పంచాయతీ పెద్దలు దోచుకుంటున్నారని ఆయన వివరించారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు చిన్న - చిన్న తగాదాలతో లక్షల్లో నష్ట పోతున్నారని తెలిపారు. పంచాయతీ పెద్ద మనుషులు స్వార్థపూరితంగా, రాజకీయంగా, కుట్ర పూరితంగా పంచాయతీ తీర్మానాలు చేస్తున్నారని తెలిపారు. చిన్న - చిన్న తగాదాలను కూడా పెద్దగా సృష్టించడం, ఏండ్ల తరబడి పంచాయతీలు పరిష్కారానికి నోచుకోకుండా చేయడంతో పేద ప్రజలు తీవ్రంగా మోస పోతున్నారని అన్నారు. సంబంధిత అధికారుల పేరుతో కూడా పంచాయతీ పెద్దలు, రాజకీయ నేతలు నేటికీ కూడా భారీ దోపిడీలకు పాల్పడుతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టాలని బుగ్గారం విడిసి విజ్ఞప్తి చేస్తోందన్నారు. లేకుంటే నిరుపేదలు ఈ పంచాయతీల పేరుతో జరిగే దోపిడీలను, మద్యం - మాంసంతో కూడిన దావత్ (విందు) లను, పంచాయతీ దళారుల చేష్టలను తట్టుకునే పరిస్థితి లేక ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చుక్క గంగారెడ్డి సూచించారు.

# భారత రాజ్యాంగ మూల సూత్రాన్ని మార్చాలని కోవడం అవివేకం

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ మూలసూత్రాన్ని మార్చాలనుకోవడం అవివేకమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. ఏ ఐ సి సి పిలుపుమేరకు జైబాపు జైభీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉధృతంగా కొనసాగుతుంది. శుక్రవారం మూసాపేట డివిజన్ పాండురంగ నగర్ లో ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోఆర్డినేటర్ ఇంచార్జ్ ఉజ్మాషకీరా మాట్లాడుతూ భారతదేశ ఆత్మ రాజ్యాంగం అని దాన్ని మార్చాలనుకోవడం భాజపా స్వార్థ ప్రయోజనాల కోసమే నని ధ్వజమెత్తారు. రమేష్ మాట్లాడుతూ 140 కోట్ల భారత ప్రజల ప్రతీక అని దాని మార్పును కాంగ్రెస్ పార్టీ అంగీకరించబోద న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు జై భీమ్ జై సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు ఐకమత్యంగా కొనసాగుతూ విజయవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అక్రమ నిర్మాణాలు మీ అనుచరులవే... విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకో

**ఎమ్మెల్యేకు కాంగ్రెస్ యువనేత యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న**



**బాలానగర్, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** ప్రజావాణి కార్యక్రమం వచ్చిందంటే కాంగ్రెస్ నాయకులు ఎగేసుకుని వెళ్లి ఇండ్లు కట్టే వాళ్లపై ఫిర్యాదులు చేసి లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, లేదంటే కూల్చివేయిస్తున్నారని, ఇదంతా అధికారుల ప్రోద్భలంతో నడుస్తోందన్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలు అవాస్తవమని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేది స్వయంగా కూకట్ పల్లి ఎమ్మెల్యేనేనని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అనుచరుల అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేయడానికి వెళితే ఎమ్మెల్యే బతిమిలాడి వెనక్కు వచ్చేయమని ప్రాధేయపడటం సిగ్గుచేటు అన్నారు. బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అనుచరులైన సతీష్ అరోరా, డేవిడ్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిలు అక్రమ నిర్మాణాలను కడుతున్నారని, వాళ్లపై ఫిర్యాదులు వెళ్లేసరికి, పుండు మీద కారం చల్లినట్లు కాగానే అక్రమంగా నిర్మించిన భవనాలను అధికారులు సీజ్ చేస్తున్నారని, లేదంటే అడిగినంత లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారని, అధికారులు కూడా కుమ్మక్కై అయ్యారని లేనిపోని మాటలు ఎమ్మెల్యేకు చెప్పి ఎక్కించి, ఎమ్మెల్యేను ఉసిగోలిపారని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు కూడా తెలుసు వీళ్ల అక్రమ నిర్మాణాలు, కాకపోతే ఏమీ చేయలేదని అని అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నవాళ్లు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించింది మీరు కాదా..? ఇప్పుడు మీరు ఇలా అంటారని తెలిసే ఆనాడే మీ అనుచరులు నిర్మించే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేశాము. పేదవాళ్ళు రెండంతస్తులకు అనుమతులు తీసుకుని ఒక అంతస్తు ఎక్కువ వేస్తే అటువంటి వాళ్లను కూడా వదలకుండా మొత్తం భవనాన్ని సీజ్ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నదానిలో ఎక్కడా నిజం లేదని అన్నారు. సతీష్ అరోరా పేదవాడా?...డేవిడ్ పేదవాడా...? పండాల సతీష్ గౌడ్ పేదవాడా...?ఆవుల రవీందర్ రెడ్డి పేదవాడా...?

1.బాలానగర్ కల్లు కాంపౌండ్ పక్కన అక్రమంగా నిర్మించిన భవనం ప్రస్తుతం సీజ్ అయింది. విలేఖరులు, అధికారులను చూసుకుంటానని రూ.7 లక్షలు తీసుకున్నాడు బిల్డర్ అవతారం ఎత్తిన ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఆయన మేన అల్లుడు సాయినాథ్ గౌడ్ ఎవరికి న్యాయం చేయకపోగా, జిహెచ్ఎంసి అధికారులు తిరిగి కూల్చివేతర చేపట్టారు. ఇక్కడ భవనం యజమాని వద్ద నుండి డబ్బులు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ మరియు ఆయన మేన అల్లుడు కాదా...? ఇది మోసం కాదా...? 7 లక్షలు రూపాయలు అధికారులకు ఇస్తామని తీసుకున్నాడు, యజమాని పరిస్థితి ఏంటి.!

2. కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు డేవిడ్ సామాన్య కార్యకర్తగా ఉండి, బిల్డర్ అవతారం ఎత్తి బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడ పూల్ బాగ్ లో ఏకంగా రెండు భారీ భవనాలను అక్రమంగా నిర్మించాడు. అనుమతులు తీసుకుని ఒకరకమైతే అక్రమంగా అదనంగా మరో 4 అంతస్తులను నిర్మించాడు. డేవిడ్ పేదవాడా...? ఇతను అక్రమంగా నిర్మించిన ఈ రెండు భవనాలను కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేత కోసం బాలానగర్ పోలీసులకు ప్రొటెక్షన్ కోసం ఒక లేఖను కూడా పంపించడం జరిగింది. నువ్వు కాదా ఎమ్మెల్యే...కూల్చివేతలు చేపట్టకుండా అధికారులకు ఫోన్ చేసి ఆపిపించి మీరు కదా..?

3. బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మీ అండదండలు చూసుకునే కదా అనుమతులు ఒకల నిర్మాణం మరో రకం. అదనంగా మరో మూడు అంతస్తులను అక్రమంగా నిర్మించాడు. ఆవుల రవీందర్ రెడ్డి పేదవాడా...? జిహెచ్ఎంసి అనుమతులు ఒకలా నిర్మాణాలు మరొకలా ఉన్నాయి కాబట్టి ప్రజావానిలో ఫిర్యాదు చేశాము. అధికారం ఉన్న సమయంలో అధికారులు చర్యలు చేపట్టకపోతే కోర్టులో కేసును వేశాను. గర్వంగా చెప్పుకుంటున్నాను, అది నేనే అని. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కచ్చితంగా కులగొట్టిస్తాం అని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

**ముది రెడ్డి సుధాకర్ రెడ్డి**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి,ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని మల్లన్న గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పలువురు రైతులను కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ పంటలు ఎండిపోగా, చిట్యాల మండలం లో సుమారు రెండు వేల ఎకరాల్లో వరి పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది ఐదు వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు వల్ల పంట లేక వనిపాకల వంటి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు, గుడిసె లక్ష్మినారాయణ, ఐతరాజు యాదయ్య,రూపని ఇద్దయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్,గోకుల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకర దుస్తులతో వెకిలి చేష్టలు చేస్తే చర్యలు తప్పవు : ఇన్స్పెక్టర్ నాగరాజు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రాత్రి వేళలో రోడ్ల పక్కన ట్రాన్స్ జెండర్స్ ఆసభ్యకర దుస్తులు ధరించి, వికృత శ్రేష్టలు చేస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, రోడ్డుపై వెళ్లే వారికి అసౌకర్యం కలిగిస్తున్నారనే సమాచారం మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రాత్రి మీర్పేట్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ తో మందమల్లమ్మ చౌరస్తా, ఆర్సిఐ రోడ్డు ప్రక్కన అసభ్యకర దుస్తులతో ఉన్నటువంటి 7 మంది ట్రాన్స్ జెండర్స్ ను పట్టుకోవడం జరిగింది. వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మీర్పేట్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.



## నివాసాల మధ్య డ్రైనేజీ పొంగి పొర్లుతుండడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు

**డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి**

**ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, ఏప్రిల్ 18 ( క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో డ్రైనేజీ సమస్య తీవ్రతరం కావడంతో స్థానికులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి ఆయన గౌతమ్ నగర్ లో పర్యటించారు. ఓల్డ్ ఏర్పోర్ట్ రోడ్డు లోని మస్జీద్ వద్ద, నివాసాల మధ్య నిత్యం డ్రైనేజీ వ్యవస్థ పొంగుతుండడంతో పాదచారులకు మసీదుకు వచ్చేవాళ్ళకు ఇబ్బంది తలెత్తుతుందని సమస్యని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకొని వచ్చారు. అక్కడ ఉన్న అధికారి హెచ్ ఎం ఎస్ డబ్ల్యూ ఎస్ ఎస్ఎస్ బి మేనేజర్ అనిల్ కుమార్ తో కలిసి సమస్య ను పరిశీలించిన తర్వాత మ్యానువల్స్ కనబడటం లేదని గుర్తించారు. మ్యాన్ హెూల్స్ సమస్యని గుర్తించి అతి త్వరగా సమస్యను పరిష్కరించి డ్రైనేజీ పొంగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. అదేవిధంగా అవసరమైతే నూతన డ్రైనేజీ వ్యవస్థ కొరకు అంచనాలు కూడా తయారు చేయమని ఆదేశించారు. కార్యక్రమంలో మస్జిద్ ప్రెసిడెంట్ ఎండీ మసూద్, సలవుద్దీన్, నషా ఖాన్, అబ్దుల్ మాలిక్, జాఫర్, అహ్మద్, రహీమ్, సద్దాం, కైసర్ ,నిజాం, అయుబ్ పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా క్రాస్ ర్యాలీ నిర్వహించిన సనత్ నగర్ క్రిస్టియన్ యూత్



**బాలానగర్, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** గుడ్ ఫ్రైడేను పురసరించుకొని శుక్రవారం సనత్ నగర్ లో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్ నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ పాస్టర్ రేవ్. ఎ. శ్రీనివాస్ దైవ పార్థనాల నడుమ కార్యక్రమం ప్రారంభమైంది. గుడ్ ఫ్రైడే సందర్భంగా మానవాళి మనుగడ కోసం క్రీస్తు శిలువ మరణం పొందిన రోజును పురస్కరించుకుని క్రీస్తు శ్రమ, కష్టాలను గుర్తుకు తెచ్చుకుని ప్రార్థనలు నిర్వహించి యేసుక్రీస్తు స్మరించుకున్నారు. యేసుక్రీస్తు తెలిపిన ప్రేమ, దయ, జాలి, కృప, కరుణ యేసుక్రీస్తు మానవాళికి అందించిన సందేశాలుగా పాస్టర్ రేవ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు సిలువ మరణం పొంది తిరిగి లేచిన కథాంశంతో నిర్వహించిన క్రాస్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. స్థానిక ఎమ్.బి. ఇమ్మానుయేల్ చర్చ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సనత్ నగర్ పురవీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ లోని మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సిఎస్ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాస్టర్. కెజె క్లెమెంట్, ఎం. గెర్షోన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్, కె.సి. నిస్సి జోష్వా, కె. సనీల్, రాజ్ గోపాల్, బిజి విలియం తదితరుల పర్యవేక్షణలో కొనసాగింది.

# నేడే భూ భారతి చట్టంపై సెమినర్...

- ఖమ్మంలోని డీపీఆర్ సీ భవనం వేదికగా ఏర్పాటు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ వీఆర్వోలు, వీఆర్యేలకు సదవకాశం
- సెమినార్ కు హాజరు కానున్న ప్రముఖులు
- గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న పూర్వ వీఆర్వో, వీఆర్ఏ ల నుండి పదోన్నతులు పొందినవారికి విధులు, బాధ్యతలపై ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేసినట్టు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీపీఓలుగా ఆప్షన్ ఇచ్చి రెవెన్యూ శాఖలోకి విచ్చేయడానికి విల్లింగ్ ఇచ్చిన సోదర, సోదరీమణులకు నేడు(19 - 4- 2025) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మంలోని డీపీఆర్ సీ భవనం లో... (బైపాస్ రోడ్డు లోని కొత్త బస్టాండ్ వెనకాల ) (1)జీపీఓల విధులు, బాధ్యతలపై (జీఓఎమ్ఎస్ నెంబర్ 129, తేదీ: 29 -3 - 2025 ఉదహరించిన ), (2) భూ భారతి 2025, నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై, (3) మానవ విలువలు- సంబంధాలు, (4) ఉద్యోగుల సర్వీస్ రూల్స్- హక్కులు, (5) మానవ పరిణామ క్రమం, (6) వృత్తి (ఉద్యోగం)- మన జీవితాన్ని సమన్వయం చేసుకోవడం ఎలా ? అనే అంశాలపై అనుభవజ్ఞులైన వారిచే అవగాహన కల్పించడం జరుగుతున్నది. కావున ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విఆర్ఓ మరియు వీఆర్ఏ నుండి పదోన్నతుల పొందిన సోదర సోదరీమణులు... రేపు ఉదయం 10 గంటలకే విచ్చేసి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఈ విలువైన ప్రోగ్రామ్ ను వినియోగించుకోవాలని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలలు

- పాస్టర్స్ జోసెఫ్ , ప్రకాష్ , సురేష్ గార్ల ఆధ్వర్యంలో

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** రాపల్లి కోట మరియూ బెగ్లూర్ గ్రామాల్లోని ప్రార్థనా మందిరంలలో పాస్టర్స్ జోసెఫ్ , ప్రకాష్ , సురేష్ గార్ల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏసుక్రీస్తు సిలువలో పలికిన అతి ప్రాముఖ్యమైన ఏడు మాటలను వివరిస్తూ, ఏసుక్రీస్తు సమస్త మానవాళి పాపము కొరకై రక్తమును కార్చి పాపపరిహారం జరిపించాడు

1వ మాట మాట: "తండ్రి, వీరేమి చేయుచున్నారో వీరేరుగరు కనుక వీరిని క్షమించుము" లూకా : 23 :34,

2వ మాట: "నీవు నాతో కూడా పరదేశులో ఉందువని నిచ్చయముగా నీతో చెప్పుచున్నాను." లుకా : 23 : 43,

3వ మాట: "అమ్మ, ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి ." యోహాను 19 : 26,27.

4వ మాట: "నా దేవా నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి." మార్కు 15 : 34.

5వ మాట: " నేను దప్పికొనుచున్నాను." యోహాను : 19 : 28.



6వ మాట : " సమాప్తమైనది." యోహాను : 19 : 30.

7వ మాట: "తండ్రి, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను." లూకా 23 : 46. బైబిల్ వాక్యాదారాలతో అని వివరిస్తూ క్రీస్తు సిలువ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పలు గ్రామాల విశ్వాసులు, జీసస్ లవ్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ రాష్ట్ర ప్రజలందరి క్షేమము కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లింల డిమాండ్

- మసీదుల వద్ద ప్లకార్డులతో శాంతియుత నిరసన




**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా మిర్యాలగూడ పట్టణంలోని పలువురు ముస్లిం భక్తులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రముఖ మసీదుల వద్ద శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ముస్లింలు ప్లకార్డులు ప్రదర్శించి, కేంద్ర ప్రభుత్వంపై తమ ఆవేదన వ్యక్తం చేశారు.సీతారామపురంలోని అరాఫత్ మస్జిద్, ఇస్లాంపురలోని హనీఫాగని మస్జిద్, బంగారుగడ్డలోని అక్బర్ సిద్దిక్ మస్జిద్, తాళ్లగడ్డలోని మొహమ్మదియా మస్జిద్, గౌస్‌నగర్‌లోని ఆబిదా కరీం మస్జిద్ వద్ద భక్తులు వక్ఫ్ సవరణ చట్ట రద్దు కోసం ప్రదర్శన చేశారు.ఇమాములు, మసీదు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ..



వక్ఫ్ సవరణ చట్టం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులు ముస్లింల ఆస్తులని, అవి మైనారిటీ సంక్షేమానికి వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసి, వక్ఫ్ ఆస్తులను ముస్లింల సంక్షేమానికి ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన వంగరి వెంకయ్య- కళమ్మ దంపతుల కుమార్తె మానస్విని ( ప్రశాంతి)- అనిల్ కుమార్ దంపతుల వివాహము జైహింద్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గునిగంటి రాజు, బిజెపి నాయకులు వంగరి రఘు, వీరమల్ల జంగయ్య, బద్దం యాదయ్య, టిఆర్ఎస్ నాయకులు పాశం కృష్ణ, పేరా రమేష్, వంగరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## జై బాపు.. జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ సమావేశాలను రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి లోని ఆయన నివాసంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ సమావేశాలను నిర్వహించాలని, వాటికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. నేటి నుంచి రాజేంద్రనగర్, శంషాబాద్, గండిపేట మండలాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్, గండిపేట్ మండలాల నాయకులు, కార్యకర్తలు వాటిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు........





## నార్సింగి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆరుగురికి పదోన్నతులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఆరుగురికి పదోన్నతులు లభించాయి. సత్యకుమార్, విద్యాసాగర్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్, నరేందర్‌లు కానిస్టేబుల్ హోదా నుంచి హెడ్ కానిస్టేబుల్ హోదాకు పదోన్నతి పొందారు. ఈ ప్రమోషన్‌పై వారందరికి సహుద్యోగులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా వచ్చిన ఈ పదోన్నతులు వారి భవిష్యత్తు, వృత్తి జీవితానికి మరింత ఉత్తేజం ఇవ్వాలని అన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గుడ్‌మార్నింగ్ మణికొండ

**ప్రజాభిప్రాయాల సేకరణ**

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం సెక్రటేరియట్ కాలనీ, శ్రీరామ్‌నగర్‌లో నిర్వహించారు. ఈ మేరకు స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఐటీ హబ్‌కు 450 ఎకరాల స్థలం కేటాయించడం సబబే కానీ జీహెచ్‌ఎంసీ కంటే రెండు మూడింతల ఆస్తి పన్ను వసూలు చేస్తూ ప్రజల బాగోగులకు సంబంధించిన త్రాగునీటి సౌకర్యం కోసం రిజర్వాయర్‌లకుగానీ, విద్యార్థులకు కావాల్సిన కాలేజీకి కానీ, ప్రజా అవసరాలను తీర్చే కూరగాయల మార్కెట్‌కు గానీ, బస్ డిపోకు గానీ, ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న వీధి కుక్కలకు షెల్టర్ షెడ్ గురించి గానీ ప్రభుత్వ పాలనకు కావాల్సిన కార్యాలయాలకు కానీ తదితర ప్రజా ప్రయోగార్థం విషయాలకూ వీసమెత్తు స్థలం కేటాయించడంలో చిత్తశుద్ధి కొరవడిందని అన్నారు. వీధి దీపాలు కూడా సరిగ్గా వెలగడం లేదని పర్యవసానంగా రాత్రి కాగానే ఆకతాయి పిల్లలు మద్యం సేవిస్తున్నారని, మోటర్ వాహనాలను ఇష్టానుసారం నడుపుతున్నారని అందుకు గాను రాత్రి సమయంలో స్త్రీలు, పిల్లలు, వయోవృద్ధులు ఇండ్ల బయటకు వెళ్లడానికి జంకుతున్నారన్నారు. ఇలా అనేక సమస్యల్లో ప్రజలు సతమతమవుతుంటే అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేందర్ నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, మాల్యాద్రినాయుడు, బిట్లుగు రాజు, సంగం శ్రీకాంత్, శ్రీహరి, మొహమ్మద్ ఆరిఫ్,యాలాల కిరణ్, బండ్లమీద మల్లేష్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్‌చారి, ప్రసాద్, సుమనలిని, చెరుకూరి బాలాజీ, తిరుపతి, జైరామ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఓబీసీ మేలుకో రాజ్యాన్ని ఏలుకో

**రాజ్యాధికార సాధన బీసీలకు అంతిమ లక్ష్యం కావాలి -దాసు సురేశ్**



**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** ఫార్ములా 21 తో జిల్లా,పట్టణ,మండల కమిటీల నిర్మాణం. దేశంలో రాహుల్ గాంధీ భోదిస్తున్న సామాజిక న్యాయానికి, తెలంగాణలో అమలవుతున్న ప్రభుత్వ విధానాలకు లేని పొంతన, 42% పదవులు బీసీలకా అగ్రవర్ణాలకా, పదవులు,పనులు, కాంట్రాక్టులు అన్నీ ముఖ్యమంత్రి సామాజిక వర్గానికే అని దాసు సురేశ్ మండిపాటు.. అన్ని స్థాయిలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు. త్వరలోనే పూర్తి స్థాయి కమిటీల నియామకం,బీసీల బహిరంగ సభ బీసీ రాజ్యాధికార సమితి బీసీ రాజ్యాధికార సమితి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ నేతృత్వంలో మున్నూరు కాపు సంఘం భవనం దేవునిపల్లి కామారెడ్డిలో కామిని సుదర్శన్ నేత అధ్యక్షతన,కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి దాసు సురేశ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.కులగణనతో తెలంగాణలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.అయితే రాహుల్ గాంధీ ప్రతిపాదిస్తున్న సామాజిక న్యాయానికి,రాష్ట్రంలో అమలు అవుతున్న సామాజిక న్యాయానికి ఏ మాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు దక్కాల్సిన 42% అవకాశాలను , 4% జనాభా ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందినవారే ఈది ఏ విధమైన సామాజిక న్యాయమో ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉంది అన్నారు.ఇటీవల నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సులర్లు,లోకాయుక్త,సీఎంఓ (ముఖ్యమంత్రి) కార్యాలయ అధికారులు,కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్యే,ఎంపీల కేటాయింపులు,ఉదయపూర్ డిక్లరేషన్ ఉల్లంఘన తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న లోపభూయిష్ట విధానాలకు తార్కాణం అన్నారు.రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను,క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ఫార్ములా 21ని అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో,నియోజక వర్గాలలో,మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని,కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ....ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు.ఈ ప్రక్రియకు కొనసాగి%శీ%పుగా నూతన జిల్లాల పర్యటనను ఈ రోజు నుండి ప్రారంభిస్తున్నట్లు దాసు సురేశ్ తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్,రాష్ట్ర మహిళా సభ్యురాలు జంగోని స్వరూప,ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్,మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్,బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి సూర్య మల్లేశ్,కామారెడ్డి జిల్లా బీసీ నాయకులు చింతల శంకర్,జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్,జుక్కల్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి అశోక్ రాజ్,కో ఇన్చార్జి శ్రీనివాస్ యాదవ్, వివిధ మండల నాయకులు అంబాదాస్, నవీన్, హరినాథ్ ఆర్య, శ్రీనివాస్, మంజుల, లక్ష్మీ,బీసీ యూత్ నాయకులు శ్రావణ్ కుమార్ గౌడ్, మహేష్, అరవింద్, యువకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ మిర్యాలగూడలో డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికారిక సందర్శన విజయవంతం




**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** రోటరీ క్లబ్ మిర్యాలగూడలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ కె. శరత్ చౌదరి, అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ సుమిత్ర కుమార్ అధికారిక సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను వారు సమీక్షించి అభినందనలు తెలిపారు. ఈ రోటరీ సంవత్సరంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా కీర్తి రైస్ మిల్ సమీపంలో 500 మొక్కలు నాటారు. అలాగే, ఖమ్మం వరద బాధితులకు ?53,500 ఆర్థిక సహాయం అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 500 మందికి పైగా మహిళల కోసం వైద్య శిబిరం నిర్వహించి, న్యూరాలజీ, యూరాలజీ, ఆంకాలజీ, గైనకాలజీ, కంటి పరీక్షలు వంటి వైద్య సేవలు అందించారు. పేద విద్యార్థినులకు 5 సైకిళ్లు అందజేసి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు.క్లబ్ అధ్యక్షుడు రోటేరియన్ రెపాల అంతయ్య మాట్లాడుతూ, “సేవే మన ధ్యేయం” అనే రోటరీ సిద్ధాంతాన్ని పాటిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ కె. శరత్ చౌదరి గత 47 సంవత్సరాలుగా క్లబ్ అందిస్తున్న సేవలను ప్రశంసించి, మరింత విస్తృతంగా సేవలను విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటేరియన్లు సీఏ గౌరు దయాకర్, జి. సుబ్రమణ్యం, రంగ హరినాథ్, జి. మాధవ్ రావు, క్లబ్ సెక్రటరీ సీఏ వై. నరేందర్, అపకమింగ్ ప్రెసిడెంట్ రాయపూడి భవాని పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కష్టపడి పని చేసిన వారికి సముచిత స్థానం కల్పించాలి

**మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు జితేందర్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ వంశీచంద్‌రెడ్డిలను మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు జితేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కోసం ఇన్నాళ్లు నిబద్ధతో పని చేసిన వారికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మీదేనన్నారు. పార్టీ కష్టకాలంలో ఎన్ని ఒత్తిళ్లు, కేసులు పెట్టినా గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి తలొగ్గలేదని, ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీకి అండగా ఉన్నామని తెలియజేశారు. రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో పార్టీకి పని చేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాల్సి ఉందని, వాటిపై దృష్టిసారించాలని కోరడం జరిగిందన్నారు. మణికొండ కాంగ్రెస్ నేతలు చెప్పిన అంశాలను చాలా ఓపికగా విన్న మీనాక్షి నటరాజన్ తప్పకుండా మణికొండ కాంగ్రెస్ నాయకులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.